ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

# దళిత సాహిత్యం – స్త్రీ పాత్ర చిత్రణ

**గంజి. కుమార్ రాజా**

**పరిశోధక విద్యార్థి, యోగి వేమన విశ్వవిద్యాలయం,వేమనపురం,కడప.**

Article Received: 08/01/2026

Article Accepted: 10/02/2026

Published Online: 12/02/2026

DOI:10.53414/Sahithyatharangini.2026.3159

**వ్యాస సంగ్రహం (Abstract):-**

"సాహిత్యంలో స్త్రీ పాత్ర గురించి రాస్తూ ప్రముఖ రచయిత్రి తిరునగరి దేవకి దేవి ఇలా అన్నారు. సాంప్రదాయ, ప్రబంధ, భావ సాహిత్యాలు స్త్రీ నడుమును వస్తువుగా చేసుకుని అందంగా వర్ణిస్తే, విప్లవ సాహిత్యం ఆ నడుముకి దోపుకున్న కొడవళ్ళ కొనలను వస్తువుగా చేసుకుని వర్ణించింది."

దళిత సాహిత్యంలో స్త్రీని కేంద్ర బిందువుగా చేసుకుని వివిధ దళిత కవులు, కవయిత్రులు వారి సాహిత్యంలో అస్తిత్వ, ఆత్మగౌరవ పోరాటాలలో, సమాన హక్కుల సాధన, సమాన ప్రాతినిధ్యం, న్యాయం కోసం ఉద్యమించినట్టు చూపించారు. అనాదిగా సమాజంలో స్త్రీ రెండవ పౌరురాలిగా సమాజం చేత చిట్ట చివరి బాధిత వర్గంగా భావించబడుతుంది. శ్రమ పరంగా పురుషుడితో సమానంగా ఉన్న గౌరవ పరంగా పురుషుడితో సమానమైన స్థానాన్ని పొందలేకపోయింది. సమాజంలోనే కాదు సాహిత్యంలో కూడా స్త్రీ ప్రాధాన్యత పరిమితం, అనేక సందర్భాలలో స్త్రీ చూపిన చొరవ, తెగువ, తెలివితేటలు, పోరాట తత్వం అనిర్వచనీయంగా ఉన్న సాహిత్యంలో వారి స్థానం అప్రధానంగా ఉన్నది.

సాంప్రదాయ సాహిత్యంలో స్త్రీని ఆదర్శ మహిళగా ప్రచారం చేస్తూ తరువాత కాలంలో మహిళలను తమ ప్రయోజనాలకు అనుగుణంగా మలుచుకునే ప్రయత్నం చేశారు.

ప్రబంధ సాహిత్యంలో స్త్రీ భోగ వస్తువుగా చూడబడింది. బావ కవిత్వం స్త్రీని ప్రణయ నాయికగానే చూపించింది. ఆ తరువాత ఆధునిక యుగంలో వచ్చిన పోరాటాలను చిత్రిస్తూ వచ్చిన నవలల్లో స్త్రీ వీరనారిగా పోరాట కార్యకర్తగా నిలిచింది. విప్లవ సాహిత్యం స్త్రీ అందాన్ని వస్తువుగా కాకుండా స్త్రీ చెమటను వస్తువుగా తీసుకొని సాధారణీకరించింది. అదేవిధంగా ప్రత్యేకించి దళిత

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

సాహిత్యంలో స్త్రీ చైతన్య మూర్తిగా, సంఘుసంస్కరణలో, సమాన గౌరవం, అస్తిత్వ ఉద్యమంలో నడుంబిగించినట్లు వివిధ ఆధునిక సాహిత్య ప్రక్రియలైన నాటకం నవల కాదా కథానిక కవిత్వం పాటలలో స్త్రీని తీర్చిదిద్దినట్లుగా గమనించవచ్చు.

**కీలక పదాలు:**దళిత, సాహిత్యం, స్త్రీ, అస్తిత్వం, ఆత్మగౌరవ పోరాటాలు, సంఘుసంస్కరణ, చైతన్య మూర్తి, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక.

**దళిత నిర్వచనం:**

"దళితుల ఆత్మగౌరవం కోసం సామాజిక ఆర్థిక సాంస్కృతిక విముక్తి కోసం పోరాడే శాస్త్రీయమైన దళిత చైతన్యాన్ని దళితుల్లో రగిలించి దళిత సాహిత్యానికి ఒక పునాదిని సృష్టించిన అంబేద్కర్ సామాజిక విప్లవ దృక్పథముగా చెప్పుకోవచ్చు" దళిత సాహిత్యానికి అంబేద్కర్ దృక్పథమే సైద్ధాంతిక పునాది.అంబేద్కర్ సిద్ధాంతాలను తన గుండెకాయగా చేసుకొని నడుస్తున్న ఉద్యమమే నేటి దళిత సాహిత్యమని చెప్పుకోవాలి. (లక్ష్మీ నరసయ్య జి.1992.)

**ఉపోద్ఘాతం:-**

19 &20 వ శతాబ్దాలలో వచ్చిన సాహిత్య ఉద్యమాలలో దళిత సాహిత్య ఉద్యమం ఎన్నో ఆకస్మిక మార్పులకు పునాది వేసింది. ఈ సాహిత్యం మానవుని చైతన్యం, పోరాటాలను, ద్విగుణీకృతం చేస్తూ, బానిసత్వాన్ని, అసమానతలను, అంటరానితనాలను, ఆర్థిక దోపిడీని నశింపచేస్తాయని కవులు విశ్వసించారు.

దళిత సాహిత్య రచయితలు, రచయిత్రులు, ఆర్థిక రాజకీయ సామాజిక సమస్యల పైన సాహిత్య పోరాటం చేస్తూ దళిత సాహిత్యాన్ని నడిపించారు ఈ దళిత సాహిత్యం ద్వారా చైతన్యం తీసుకురావడానికి మొదటగా కుసుమ. ధర్మన్న, గుర్రం జాషువా, బోయి భీమన్న, ఆ తరువాత తరంలో కొలకలూరి ఇనాక్, బోయ జంగయ్య, ఎండ్లూరి సుధాకర్, కలేకూరి ప్రసాద్, మద్దూరి నగేష్ బాబు, గోగు శ్యామల, జూపాక సుభద్ర, చల్లపల్లి స్వరూపరాణి, జాజుల గౌరీ, పుట్ల హేమలత, మాదాసు మేరీ వినోదిని మొదలైన కవులు, కవయిత్రులు ఆధునిక సాహిత్య ప్రక్రియలు అయినా

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

నవల నాటకం పాట కవిత్వం కథా కథానికలు రచించి స్త్రీ పాత్ర ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారు.

**విషయ విశ్లేషణ :-**

**దళిత స్త్రీల కథలు.**

**తాడి. నాగమ్మ**

1939 వ సంవత్సరంలో గృహలక్ష్మి పత్రికలో ప్రచురితమైన "ఒక ముద్దు" కథ. స్వాతంత్ర పోరాట ఉద్యమంలో విదేశీ వస్త్రాలు, వస్తువులు బహిష్కరించడం ఇతివృత్తంగా తీసుకుని తాడి నాగమ్మ రాసిన కథ ఒక ముద్దు. ముద్దు ఇస్తేనే స్వదేశీ దీక్ష అవలంబించెదనని చాలెంజ్ చేసిన అహంకారికి ఒక యువతి తన చాతుర్యంతో సమాధానమిచ్చిన ఉదాంతం ఈ కథలో ఉంటుంది.

**నంబూరి పరిపూర్ణ**

1998లో "ఉంటాయి మాకు ఉషస్సులు" అనే కథల సంపుటిని ప్రచురించారు ఈమె రచనలలో స్త్రీల దళితుల సమస్యలు చోటు చేసుకున్నాయి. ఎర్ర లచ్చుప్ప కథలోని ముఖ్య పాత్ర మాలదాసు ఇంటి ఆడపడుచు లక్ష్మమ్మ ఈమెకు బాల్య వివాహం జరిగి తన భర్త 18 ఏళ్ల వయసులో అనారోగ్యంతో మరణిస్తాడు.

**జాజుల గౌరీ**

"మన్ను బువ్వ" అనే కథలు నిరుపేద కుటుంబాలు తరచూ అనుభవించే ఆకలి మంటలను వర్ణిస్తుంది ఒక అమాయకపు పసిపిల్ల మట్టిలోని కమ్మదనాన్ని చవిచూస్తుంది ఆ మన్నుతోనే ఆకలి తీర్చుకుంటుంది.

"నేను నేన్ లెక్కనే " కథ బడిలో బయట తీవ్రమైన వివక్షకు గురియైవుతున్న, చదువులో రాణించి ఆత్మీయ విశ్వాసంతో అందని ఎత్తుకు ఎదిగిన పేద దళిత విద్యార్థిని కథ.

మాదిగ స్త్రీ చైతన్యాన్ని నిరూపించే కథ "**ఊరబావి**" మాతృస్వామ్య మూలాలను మాదిగ స్త్రీలలో కనిపించే తెలివితేటలు, ధైర్య సాహసాలు, సమయానుకూల నిర్ణయాలను, తీసుకోవడంలో మాదిగ స్త్రీ ప్రదర్శించిన ఔన్నత్యాన్ని తెలిపే కథ ఊ బావి స్త్రీవాద చాలు కనిపించని రోజుల్లోనే స్త్రీ చైతన్యాన్ని నిరూపించిన కథ.

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

**దళిత స్త్రీల వ్యాసాలు.**

**జూపాక సుభద్ర**

దళిత స్త్రీల జీవన సంస్కృతిని వ్యాఖ్యానించే వ్యాస రచయితగా ఈమెది ఒక ప్రత్యేకత.

ఈమె రచనల్లో తెలంగాణ యాస ఉపయోగించడం కనబడుతుంది. ("జోగిని స్త్రీలను రంగం ఎక్కించే తంతు రద్దు చేయాలి " 2009 )అనే వ్యాసంలో బోనాల సందర్భంగా రంగం ఎక్కేది జోగినిలు, మాదిగ స్త్రీల పక్షాన వాదం చేసింది 1988లోనే జోగిని చట్టం వచ్చింది. సికింద్రాబాద్ మహంకాళి బోనాలు రంగమెక్కిన స్వర్ణలత లాల్ దర్వాజా బోనాలలో సుశీలమ్మ వంటి స్త్రీల పక్షాన నిలబడింది.

"మీడియాలో మేమెక్కడ" 2008 అనే వ్యాసంలో జూపాక సుభద్ర మీడియా అనేది సమాజంలో అన్ని సామాజిక వర్గాలకు సమాన ప్రాతినిధ్యాన్ని ఇవ్వకపోగా వారిలో కొందరిని అవమానకరంగా చిత్రించడం పరిపాటయిందని ఫిర్యాదు చేశారు.

**చల్లపల్లి స్వరూపరాణి**

"నూరేళ్ల ఉద్యమ ఫలం చుండూరు విజయం"2007 వ్యాసంలో చల్లపల్లి స్వరూపారాణి 1991 ఆగస్టులో చుండూరు దళితులపై అగ్రకుల భూస్వాములు పోలీసుల అండదండలతో ఏకపక్షంగా సాగించిన మారణకాండ సందర్భంగా దళితశ్రేణుల్లో పెద్ద ఎత్తున పెల్లుబుకిన ప్రతిఘటన చైతన్యం గురించి ప్రస్తావించారు.

దళిత స్త్రీల అస్తిత్వ సాహిత్యం అనే వ్యాసంలో జోగిని,బసివిని వంటి ఆచారాల పేరున, బాణామతి పేరున మారుమూల ప్రాంతాలలో దళిత స్త్రీలపై అమలు అవుతున్న శారీరిక, మానసిక హింసలకు దళిత స్త్రీలు తమ సాహిత్యంలో ఎత్తి చూపాలని వివరించారు.

**బోయి.విజయభారతి**

1990 నుండి విజయభారతి రచనల్లో దళిత స్త్రీల సాహిత్య విమర్శ పుఃన ప్రారంభమైంది విజయ భారతి. అంబేద్కర్, జ్యోతిరావుపూలేను బాగా అధ్యయనం చేశారు ఆ ప్రభావాలతో భారతీయ కుల వ్యవస్థ స్వరూప స్వభావాలను గూర్చి పురాణాలు ఇతిహాసాల ఆధారంగా విశ్లేషణ చేస్తూ రచనలు చేశారు అవి సాహిత్యంలో అంటరానితనం, హరిశ్చంద్రుడు, మాతంగి కన్యలు, పురాణాలు - కులవ్యవస్థల రెండో భాగం, దశావతారాలు పురాణాలు - కుల వ్యవస్థ మూడో భాగం, షట్ చక్రవర్తులు మొదలైనవి ఆమె రాసిన వ్యాసాలు పురాణాలు కుల వ్యవస్థ నాలుగో భాగం రామాయణం మీదకి ఎక్కు పెట్టబడిన విమర్శ.

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

**దళిత నవలల్లో స్త్రీలు**

జి. కళ్యాణ్ రావు రచించిన అంటరాని వసంతం అనే నవలలో ఆరు తరాల స్త్రీ జీవితాలను దర్శించవచ్చు. ఈ నవలలో స్త్రీ పాత్రలు అయితే చరిత్రకెక్కని వీర వనితలే అనిపిస్తుంది. ఎర్రెంకడు చెల్లి ఎల్లన్న అత్త భూదేవి పాత్ర కన్నతల్లి కన్నా ఎక్కువ ఎల్లన్న తప్పిపోయినప్పుడు తల్లి కన్నా బాధపడి తిరిగి వచ్చినప్పుడు తల్లి కన్ను ఎక్కువగా సంతోషించిన పాత్ర అమ్మలాంటి పాత్ర అచ్చమైన తెలుగింటి పాత్ర.

ఎల్లన్న తల్లి లింగాలు, ఎల్లన్న భార్య సుభద్ర. భర్త ఊరు విడిచి వెళ్ళాక జీవచ్ఛవముల బతుకుతుంది. ఒకానొక రోజు ఊరి పెద్దలు మాలాడి దిబ్బ వైపు వస్తుంటే కొంగు బిగించి దూకిన దూకు అలా కళ్ల ముందు కనిపిస్తుంది. ఇంకా ఊరు ఊరే జడుసుకుంటుంది. సుభద్ర గడుసైన పాత్ర కానీ జీవితం ఎల్లన్న దూరం అవడంతో కొంత చీకటి చివరికి భర్తను పొంది అతనితోనే సహగమను చేస్తుంది.

సుభద్ర తర్వాత అతని కోడలు శశిరేఖ భర్తతో ఊరు వదిలి ప్రాణాలను కంఠం అంచున పెట్టుకొని నడిచింది ఒకసారి తప్పించుకున్న మళ్లీ ఆ కులానికే బలవుతుంది.

ఆ తర్వాత తన కోడలు రూటు జీవితంలో కొన్ని మార్పులు చూసిన జెస్సీ తరువాత తరాల గురించిన చింత వదల్లేదు.

ముగింపు:

దళిత సాహిత్యంలో స్త్రీ పాత్ర చిత్రణ అనేది కేవలం ఒక సామాజిక వర్గపు ప్రతిబింబం మాత్రమే కాదు; అది అణచివేతకు, అవమానానికి, అసమానతలకు వ్యతిరేకంగా సాగిన నిరంతర పోరాట చరిత్రకు సాహిత్య రూపం. సంప్రదాయ సాహిత్యంలో స్త్రీని భోగవస్తువుగా, ఆదర్శంగా లేదా ఉపపాత్రగా పరిమితం చేసిన సందర్భాల నుంచి దళిత సాహిత్యం స్పష్టంగా భిన్నంగా నిలుస్తుంది. ఇందులో స్త్రీ అస్తిత్వ చైతన్యానికి ప్రతీకగా, ఆత్మగౌరవ పోరాటాల ముందు వరుసలో నిలిచిన ఉద్యమకారిణిగా దర్శనమిస్తుంది.

దళిత కవులు, కవయిత్రులు తమ రచనల ద్వారా దళిత స్త్రీ అనుభవాలను కేంద్రంగా ఉంచి, సామాజిక–ఆర్థిక–సాంస్కృతిక దోపిడీని ప్రశ్నించారు. కథలు, నవలలు, వ్యాసాలు, కవిత్వాల ద్వారా దళిత స్త్రీ శ్రమ, ఆకలి, అవమానం, నిరసన, ధైర్యం, తెలివితేటలు, సంఘుసంస్కరణ పట్ల ఆమె తీసుకున్న పాత్రలను శక్తివంతంగా ఆవిష్కరించారు. జాజుల గౌరీ, జూపాక సుభద్ర, చల్లపల్లి

స్వరూపరాణి, బోయి విజయభారతి వంటి రచయిత్రులు దళిత స్త్రీల స్వరానికి స్పష్టమైన దిశనిచ్చారు.

ప్రత్యేకించి దళిత నవలల్లో స్త్రీ పాత్రలు చరిత్ర అంచులకే పరిమితం కాకుండా సమాజ మార్పుకు దోహదపడిన వీరనారులుగా నిలుస్తాయి. అంటరాని వసంతం వంటి నవలల్లో తరతరాల స్త్రీ జీవితాల ద్వారా దళిత సమాజంలోని బాధ, ప్రతిఘటన, ఆశల ప్రవాహం పాఠకుల ముందుకు వస్తుంది. ఈ విధంగా దళిత సాహిత్యం స్త్రీని కేవలం బాధితురాలిగా కాకుండా చైతన్య మూర్తిగా, మార్పుకు దారితీసే శక్తిగా ప్రతిష్ఠిస్తుంది.

అందువల్ల దళిత సాహిత్యంలో స్త్రీ పాత్ర చిత్రణ అనేది సామాజిక న్యాయం, సమానత్వం, మానవ గౌరవం కోసం సాగిన ఉద్యమానికి సాహిత్య రూపం అని చెప్పవచ్చు. ఈ సాహిత్యం భవిష్యత్ తరాలకు చైతన్యాన్ని అందిస్తూ, సమాన హక్కులు–సమాన గౌరవం సాధన దిశగా సమాజాన్ని ముందుకు నడిపించే శక్తిగా కొనసాగుతుందని నిర్ధారించవచ్చు.

**ఆధార గ్రంథాలు**

కృష్ణయ్య, బి., సంపాదకుడు. అంబేద్కర్ అనంతర దళిత ఉద్యమాలు, సాహిత్యం సవాళ్లు. కాకతీయ విశ్వవిద్యాలయం, 2011.

కళ్యాణ్ రావు, జి. అంటరాని వసంతం. విప్లవ రచయితల సంఘం, 2000.

కాత్యాయనీ విద్మహే, మరియు రజిత అని శెట్టి, సంపాదకులు. తీరొక్క పువ్వులు: భిన్న అస్తిత్వాల స్త్రీల సాహిత్యం పరిచయం వ్యాసాలు. ప్రజాస్వామిక రచయిత్ర వేదిక, చరిత ఇంప్రెషన్, హైదరాబాద్.

యాదగిరి, కె., సంపాదకుడు. తెలుగులో కవిత్వోద్యమాలు. తెలుగు అకాడమీ, 2016.

రంగనాథచార్యులు, కె. కె. తెలుగు సాహిత్యంలో దళిత చైతన్యం. ఆధునిక సాహిత్యం – దళిత స్పృహ, 1994.

రవికుమార్, పోనుగంటి. దళిత కవిత్వంలో పురాణ ప్రతీకలు.

సంధ్యారాణి, ఎస్. ఆధునిక తెలుగు కవిత్వం: స్త్రీ ఉదాత్త దర్శనం.